ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 19.11.2026 సమయం: 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. భారత వాణిజ్య, పారిశ్రామిక మండలుల సమాఖ్య ఫిక్కీ వార్షిక సర్వసభ్య సమావేశాన్ని ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈరోజు న్యూఢిల్లీలోని భారత్ మండపంలో ప్రారంభిస్తారు.

2. ఆరోగ్యవంతమైన, విద్యావంతులైన, సాధికారత కలిగిన ప్రజలే దేశ జాతీయ పురోగతికి పునాది అని ఉప రాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్ అన్నారు.

3. దేశ రక్షణ రంగం స్వయం సమృద్ధిని దాటి, ప్రపంచ స్థాయిలో తన స్థానాన్ని మరింత బలోపేతం చేసుకునే దిశగా ముందుకు సాగుతోందని, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ తెలిపారు.

4. దక్షిణ బంగాళాఖాతంలో ఏర్పడిన 'అక్వాన్' తీవ్ర తుపాను ఉత్తర-వాయువ్య దిశగా కదిలి, చెన్నైకి తూర్పున 560 కిలో మీటర్ల దూరంలో కేంద్రీకృతమై ఉందని భారత వాతావరణ శాఖ తెలిపింది.

PM- FICCI (INDIA 2047)

భారత వాణిజ్య, పారిశ్రామిక మండలుల సమాఖ్య ఫిక్కీ వార్షిక సర్వసభ్య సమావేశాన్ని ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈరోజు న్యూఢిల్లీలోని భారత్ మండపంలో ప్రారంభిస్తారు. ఈ సందర్భంగా సదస్సును ఉద్దేశించి ప్రసంగిస్తారు. 'ఇండియా 2047' ఇతివృత్తంతో నిర్వహిస్తున్న ఈ సదస్సుకు దేశ, విదేశాల నుంచి ప్రముఖ పారిశ్రామిక దిగ్గజాలు, సీఈవోలు, రాయబారులు, దౌత్యవేత్తలు, విధానకర్తలతో సహా 2 వేల 5 వందల మందికి పైగా ప్రతినిధులు హాజరవుతారు.

ఫిక్కీ సంస్థ ఆవిర్భవించి 2027 ఏప్రిల్ 7 నాటికి వందేళ్లు పూర్తి చేసుకోనున్న నేపథ్యంలో, 2026-27 సంవత్సరాన్ని ఈ సంస్థ శతాబ్ది ఉత్సవ సంవత్సరంగా జరుపుకుంటోంది.

NSD

VP - VMMC CONVOCATION

ఆరోగ్యవంతమైన, విద్యావంతులైన, సాధికారత కలిగిన ప్రజలే దేశ జాతీయ పురోగతికి పునాది అని ఉప రాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్ అన్నారు. వికసిత్ భారత్ అంటే తప్పనిసరిగా స్వస్థ్ భారత్ కూడా అయి ఉండాలని చెప్పారు. న్యూఢిల్లీలోని వర్ధమాన్ మహావీర్ మెడికల్ కాలేజీ, సఫ్దర్‌జంగ్ హాస్పిటల్ ఎనిమిదో స్నాతకోత్సవంలో ప్రసంగిస్తూ ఆయన... నాణ్యమైన వైద్య సేవలను అందరికీ అందుబాటులోకి, సరసమైన ధరలలో అందించాలనే దేశ నిబద్ధతకు ఆయుష్మాన్ భారత్ వంటి కార్యక్రమాలు నిదర్శనమని తెలిపారు. రోగుల సంరక్షణలో కరుణ, సానుభూతి, మానవీయ గౌరవాన్ని నిలబెట్టాలని యువ వైద్యులకు పిలుపునిచ్చారు. వైద్యుడికి, రోగికి మధ్య ఉండే మానవీయ స్పర్శను ఏ శాస్త్రీయ పురోగతీ భర్తీ చేయలేదని అన్నారు.

ఈ సందర్భంగా కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జగత్ ప్రకాష్ నడ్డా మాట్లాడుతూ... గత 12 ఏళ్లలో దేశంలో వైద్య విద్య గణనీయంగా విస్తరించిందని తెలిపారు. దేశంలో ఎయిమ్స్ సంఖ్య 23కు చేరుకుందని చెప్పారు. వైద్య విద్య విస్తరణతో పాటు నాణ్యతను కాపాడటంపైనా దృష్టి సారించామని నడ్డా పేర్కొన్నారు.

NSD

MORN. PM-BRITISH PRINCE PRINCESS

భారత్ - యూకే విజన్ 2035 నేపథ్యంలో, ఈ ఏడాది జూలైలో భారత్-యూకే సమగ్ర ఆర్థిక, వాణిజ్య ఒప్పందం అమల్లోకి రావడంతో ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలలో పెరుగుతున్న వేగాన్ని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్వాగతించారు. నిన్న న్యూఢిల్లీలో వేల్స్ యువరాజు, యువరాణితో జరిగిన సమావేశంలో మోదీ ఈ వ్యాఖ్యలు చేశారు. అత్యవసర పర్యావరణ సవాళ్లకు వినూత్న పరిష్కారాలను ప్రోత్సహించడంలో ఎర్త్‌షాట్ ప్రైజ్ కృషిని ప్రధానమంత్రి ప్రశంసించారు. నిన్న ముంబైలో జరిగిన ఎర్త్‌షాట్ ప్రైజ్ అవార్డులతో సహా ప్రపంచ పర్యావరణ సవాళ్లను ఎదుర్కోవడంలో భారతీయ ఆవిష్కర్తల కృషిని, వారికి లభించిన

గుర్తింపును కొనియాడారు. రక్షణ, ఆరోగ్యం, విద్య, ఫిన్‌టెక్, ప్రజల మధ్య సంబంధాలలో సహకారంతో సహా భారత్-యూకే సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయడంపై అభిప్రాయాలను పంచుకునే అవకాశాన్ని కూడా ఈ సమావేశం కల్పించింది.

NSD

GOYAL- ITALY

కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ నిన్న రోమ్‌లో ఇటలీ ఉప ప్రధానమంత్రి, విదేశాంగ శాఖ మంత్రి ఆంటోనియో తజానీతో ద్వైపాక్షిక సమావేశం నిర్వహించారు. ఇరు దేశాల మధ్య చారిత్రక, సాంస్కృతిక సంబంధాలను ప్రముఖంగా ప్రస్తావిస్తూ... సంస్కృతం, లాటిన్ భాషల ద్వారా ఉమ్మడి భాషా వారసత్వంతో సహా భారత్, ఇటలీల మధ్య లోతైన అనుబంధం ఉందని మంత్రి పేర్కొన్నారు. ఇటాలియన్ వంటకాలపై భారతీయుల్లో ఆసక్తి, యోగా, ఆయుర్వేదం, భారతీయ కళలపై ఇటలీలో పెరుగుతున్న ఆసక్తి ఇరు దేశాలను మరింత దగ్గర చేస్తున్నాయని తెలిపారు. పర్యాటకం, పునరుత్పాదక ఇంధనం, కీలక ఖనిజాల రంగాలలో సహకారాన్ని కూడా ప్రముఖంగా ప్రస్తావించారు.

BYTE -PIYUSH GOYAL

ఈ సందర్భంగా ఇటలీ ఉప ప్రధానమంత్రి ఆంటోనియో తజానీ మాట్లాడుతూ... యూరోపియన్ యూనియన్, భారత్ మధ్య కుదిరిన స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం భారత్‌లో ఇటలీ ఉనికిని, ఇటలీలో భారత్ ఉనికిని మరింత పెంచడానికి దోహదపడుతుందని అన్నారు.

NSD

ADD RAJNATH JAPAN

దేశ రక్షణ రంగం స్వయం సమృద్ధిని దాటి, ప్రపంచ స్థాయిలో తన స్థానాన్ని మరింత బలోపేతం చేసుకునే దిశగా ముందుకు సాగుతోందని, రక్షణ ఉత్పత్తి, ఎగుమతులు వేగంగా విస్తరిస్తున్నాయని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ తెలిపారు. టోక్యోలో ప్రవాస భారతీయులను ఉద్దేశించి మాట్లాడుతూ మంత్రి... సాయుధ దళాల సామర్థ్యాలు పెరగడం, స్వదేశీ రక్షణ తయారీ తోడవడంతో దేశ రక్షణ శక్తి కొత్త శిఖరాలకు చేరుకుంటోందని పేర్కొన్నారు. పదేళ్ల క్రితం 48 వేల కోట్ల రూపాయలుగా ఉన్న దేశీయ రక్షణ ఉత్పత్తి ఇప్పుడు రికార్డు స్థాయిలో లక్షా 80 వేల కోట్ల రూపాయలను దాటిందని వెల్లడించారు. అలాగే రక్షణ ఎగుమతులు 600

కోట్ల రూపాయల నుంచి 38 వేల కోట్ల రూపాయలకు పెరిగాయని, అంతర్జాతీయ రక్షణ మార్కెట్‌లో భారత్ పాత్ర విస్తరిస్తోందనేందుకు ఇది నిదర్శనమని చెప్పారు.

బైట్ ... రాజ్ నాథ్ సింగ్

భారత్-జపాన్ విదేశీ, రక్షణ మంత్రుల నాల్గవ విడత సంభాషణలో పాల్గొనేందుకు రాజ్‌నాథ్ సింగ్, విదేశీ వ్యవహారాల మంత్రి ఎస్. జైశంకర్ రెండు రోజుల జపాన్ పర్యటనలో ఉన్నారు.

NSD

REV PM-COUNCIL OF MINISTERS

న్యూఢిల్లీలోని భారత్ మండపంలో నిన్న జరిగిన కేంద్ర మంత్రివర్గ సమావేశానికి ప్రధానమంత్రి నరేంద్రమోదీ అధ్యక్షత వహించారు. సుపరిపాలన కార్యక్రమాలపై విస్తృతంగా చర్చించామని మోదీ తమ సోషల్ మీడియా పోస్ట్‌లో పేర్కొన్నారు. దారిద్ర్యరేఖకు దిగువనున్న 50 కోట్ల మంది ప్రజలను పేదరికం నుంచి బయటకు తీసుకురావడం, నక్సలిజం నిర్మూలన ఈ సమావేశంలో చర్చించిన రెండు ప్రధాన అంశాలని పీటీఐ వార్తా సంస్థ వెల్లడించింది. 2011 నుంచి 2023 మధ్య కాలంలో 50 కోట్ల మంది ప్రజలు పేదరికం నుంచి బయటపడ్డారని ప్రపంచ బ్యాంకు నివేదికను ఈ సమావేశంలో ఉటంకించారు. దేశంలో నక్సలిజం ముప్పును ఎలా నిర్మూలించారనే అంశంపై, పరిపాలన, సంస్కరణలు, సంక్షేమ, అభివృద్ధి పథకాలపై మహిళలు, యువతకు చేరువ కావడం వంటి పలు అంశాలపైనా చర్చించారు. హోం, ఆర్థిక శాఖలతో సహా 11 కేంద్ర మంత్రిత్వ శాఖలు, విభాగాల కార్యదర్శులు సంబంధిత అంశాలపై వివరణలు ఇచ్చారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల పూర్తి స్థాయి ప్రయోజనాలు చివరి లబ్ధిదారుడి వరకు చేర్చడం, వికసిత్ భారత్ 2047 ప్రణాళికకు అనుగుణంగా మంత్రిత్వ శాఖల కార్యక్రమాలను సమన్వయం చేయడంపై ఈ సమావేశంలో దృష్టి సారించారు.

NSD

SAUDI FLIGHTS CANCEL

సౌదీ అరేబియాలో నెలకొన్న భద్రతా పరిస్థితుల దృష్ట్యా జెడ్డా, మదీనా, రియాద్, దమ్మామ్ లకు భారత్ నుంచి రాకపోకలు సాగించే అన్ని విమాన సర్వీసులను ఈనెల 30 వరకు ఇండిగో రద్దు

చేసింది. ప్రయాణికులు, సిబ్బంది భద్రతే తమ అత్యంత ప్రాధాన్యత అని ఎయిర్‌లైన్స్ స్పష్టం చేసింది.

NSD

CYCLONE—AKVAN

దక్షిణ బంగాళాఖాతంలో ఏర్పడిన 'అక్వాన్' తీవ్ర తుపాను ఉత్తర-వాయువ్య దిశగా కదిలి, చెన్నైకి తూర్పున 560 కిలోమీటర్ల దూరంలో కేంద్రీకృతమై ఉందని భారత వాతావరణ శాఖ తెలిపింది. ఇది తీవ్ర తుపానుగా మారి రేపటికి ఉత్తర ఆంధ్రప్రదేశ్, యానాం, దక్షిణ ఒడిశా తీరాలను దాటే అవకాశం ఉంది. ఈనెల 21 వరకు పశ్చిమ-మధ్య - వాయువ్య బంగాళాఖాతంలోకి మత్స్యకారులు చేపల వేటకు వెళ్లరాదని వాతావరణ శాఖ సూచించింది.

NSD

PM- FICCI (INDIA 2047)

Prime Minister Narendra Modi will inaugurate the Annual General Meeting and Annual Convention of the Federation of Indian Chambers of Commerce and Industry (FICCI) at Bharat Mandapam in New Delhi this morning. He will also address the gathering on this occasion. The convention, themed 'India 2047', will see the participation of over 2,500 delegates, including industry stalwarts, CEOs, ambassadors, diplomats, and policymakers. The year 2026-27 marks the centenary year for FICCI, as the organization will complete 100 years since its inception on April 7, 2027.

BHUPENDRA EP-I 18-11-2026

VP - VMMC CONVOCATION

Vice President CP Radhakrishnan has said that a healthy, educated and empowered population would form the foundation of country's national progress. He emphasised that a Viksit Bharat must also be a Swasth Bharat. He was addressing the eight Convocation of Vardhman Mahavir Medical College and Safdarjung Hospital in New Delhi this evening. The Vice President said that initiatives such as Ayushman Bharat reflect the country’s commitment to making quality healthcare accessible and affordable to all. He has called upon young doctors to uphold compassion, empathy and human dignity in patient care. He said, no scientific advancement can replace the human touch between a doctor and a patient. Mr Radhakrishnan also urged the graduating doctors to keep the

nation first in all their thoughts and actions, invoking the principle of Rashtra Pratham. He said doctors are among the most respected citizens because of the trust and responsibility placed in them by society. He encouraged them to uphold the ideals of compassion, humanity and selfless service inspired by Lord Mahavira. Speaking on this occasion, Health and Family Welfare Minister Jagat Prakash Nadda said that medical education in the country has expanded significantly over the last 12 years. He said that number of AIIMS in the country has reached to 23. Mr Nadda said the expansion of medical education is being accompanied by a focus on maintaining quality. He also highlighted the government's aim to add 75 thousand undergraduate and postgraduate medical seats by 2029.

<><>NARGIS/PHONE/ANUPAM/1929

TRIPTI MP-I 19.11.2026

MORN. PM-BRITISH PRINCE PRINCESS

Prime Minister Narendra Modi has welcomed the growing momentum in India-UK bilateral relations, guided by India-UK Vision 2035 and strengthened by the entry into force of the India-UK Comprehensive Economic and Trade Agreement (CETA) in July this year. Prime Minister Modi said this during his meeting with the Prince and Princess of Wales in New Delhi yesterday. Prime Minister Modi commended the work of the Earthshot Prize in encouraging innovative solutions to pressing environmental challenges. He appreciated its recognition of Indian innovators and their contributions to addressing global environmental challenges, including at the Earthshot Prize Awards held in Mumbai yesterday. The meeting also provided an opportunity to exchange views on further strengthening the India-UK Comprehensive Strategic Partnership, including cooperation in defense, health, education, fin-tech and people-to-people ties. Mr Modi also conveyed his warm regards to King Charles III and to Prime Minister Andy Burnham.

<><>CB/ ANUPAM/0443

BS EP-I 18.11.2026

ADD RAJNATH JAPAN

Defence Minister Rajnath Singh today said that country's defence sector is moving beyond self-reliance to strengthen its global standing, with defence production and exports expanding at an unprecedented pace.

Addressing members of the Indian community in Tokyo, Mr. Singh said the growing capabilities of the Armed Forces, coupled with indigenous defence manufacturing, were taking country's defence strength to new heights. The minister said that domestic defence production has crossed a record one lakh 80 thousand crore rupees, up from 48 thousand crore rupees a decade ago. He added that defence exports have risen from 600 crore rupees to an all-time high of 38 thousand crore rupees reflecting country's growing indigenous capabilities and expanding footprint in the global defence market.

(**SB- RAJNATH)**

Mr Singh and External Affairs Minister S Jaishankar are on a two-day visit to Japan for the fourth India-Japan Foreign and Defence Ministers' Dialogue, also known as the 2+2 dialogue.

<<>>> SANJIO/PTI/2058

BS EP-I 18.11.2026

REV PM-COUNCIL OF MINISTERS

Prime Minister Narendra Modi today chaired a meeting Council of Ministers at Bharat Mandapam in New Delhi. In a social media post, Mr Modi said, there was extensive discussions on good governance initiatives. As the news agency PTI reported, elevation of 50 crore people from below the poverty line and elimination of Naxals were the two key subjects that were discussed in the meeting. The meeting hailed the Modi government's poverty elevation programmes. The World Bank report has been cited in the meeting that said that 50 crore people have been moved out of poverty between 2011 and 2023.

There were detailed discussions also on how the menace of Naxals was eliminated from the country. A number of issues like governance, reforms and outreach to women and youth on welfare and development schemes were also discussed at the meeting. As many as 11 secretaries of Union ministries and departments, including home and finance, also gave presentations on the concerned subjects. The meeting took place just hours after the Prime Minister returned to New Delhi from Manila, Philippines, where he attended the India-ASEAN, East Asia, and Quad Leaders' Summits. The previous Union Council of Ministers meeting was held in September this year. It was focused on ensuring 100 percent last-mile delivery of government welfare schemes and aligning ministerial initiatives with the Viksit Bharat 2047 roadmap.

<><>SANJIO/ANUPAM/PTI/2037

BS EP-I 18.11.2026

GOYAL- ITALY

Commerce and Industry Minister Piyush Goyal today held a bilateral meeting with Italy's Deputy Prime Minister and Minister of Foreign Affairs and International Cooperation Antonio Tajani in Rome. Highlighting the historical and cultural ties between the two countries, the Minister said India and Italy share deep-rooted connections, including common linguistic heritage through Sanskrit and Latin.

The Minister also said that Indian interest in Italian cuisine and Italy's growing interest in yoga, Ayurveda and Indian art bring the two nations closer. Mr Goyal said the proposed task forces would help translate the vision of the two countries' leadership into measurable outcomes and create new opportunities for businesses. He also highlighted cooperation in tourism, renewable energy and critical minerals. Emphasising the strategic importance of the India-Middle East-Europe Economic Corridor, the Minister said India and Italy enjoy significant geographical and logistical advantages as peninsular nations. He expressed confidence that IMEC would help reduce logistical costs and facilitate trade expansion. Mr Goyal reaffirmed country's commitment to taking the economic partnership with Italy to new heights and achieving the ambitious bilateral trade target of 20 billion euros by 2029.

BYTE -PIYUSH GOYAL

During the meeting, Italy's Deputy Prime Minister and Minister of Foreign Affairs Antonio Tajani also said the free trade agreement signed between the European Union and India is a further boost to increasing Italy's presence in India and India's presence in Italy. He said there are a number of sectors in which both countries may cooperate, such as space and defence equipment. He added that both countries share a common willingness to strengthen bilateral cooperation.

ANURAG/ ANUPAM/ 1922 HRS

TRIPTI MP-II 19.11.2026

SAUDI FLIGHTS CANCEL

IndiGo has cancelled all its flights to and from four major Saudi Arabian cities, Jeddah, Madinah, Riyadh and Dammam until November 30, in view of the prevailing security situation. The airline said, the cancellations would remain in effect until November 30. The airline said,

affected passengers are being informed through Airline's registered contact details and assured that necessary assistance would be provided. IndiGo said the safety and security of passengers and crew remains its highest priority. The development comes amid rising security concerns after the Saudi-led coalition reportedly intercepted and destroyed a ballistic missile launched by Yemen's Houthi rebels towards southern Saudi Arabia. Saudi authorities had also briefly issued emergency alerts for Abha City and Khamis Mushait in the southwestern region, which were later withdrawn after the danger had passed.

<><>ISHANI/ANI/0548

CYCLONIC AKVAN

The India Meteorological Department (IMD) has said that the severe cyclonic storm Akvan over the south Bay of Bengal has moved north-northwestwards and lay centred at 560 kilometres east of Chennai. It is likely to cross North Andhra Pradesh, Yanam and South Odisha coasts on Friday as a severe cyclonic storm. The Met Department has advised the fishermen to not venture into Westcentral and Northwest Bay of Bengal till 21st November. The weather agency has issued a red colour warning for very heavy to extremely heavy rainfall over Coastal Andhra Pradesh and Odisha during the next two days.